క్లుప్తంగా

కేసు నమోదు చేయాలి

టేకుమట్ల: మాజీ ఎంపీపీ బందెల స్నేహల తను సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో దూషించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాజుల భిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూసమస్యలను పరిష్కరించుకునేందుకు కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ ఉన్నారని వ్యక్తిగత విమర్శలు అసభ్య పదజాలంలో మహిళలను దూషించడం సరైంది కాదన్నారు. కావున పోలీసులు స్పందించి సతీష్‌పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేని పక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్, ఓదెలు, కుమార్, మొగిళి, వెంకటేష్, శ్రావన్, రవీందర్, రవి, తదితరులు ఉన్నారు.

విచారణ చేపట్టాలి

మల్హర్: రెండో విడత గొర్ల లోన్ జాబితాపై విచారణ చేపట్టాలని మండలంలోని కొండపేట మల్లికార్జున సొసైటీ సభ్యులు అక్కల ప్రమీల, దుండ్ర ఓదేలు, దండిగా సమ్మక్క జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌కు సోమవారం వినతి ప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి కొండపేట గ్రామ పంచాయతీలో గొర్రెల పెంపకదారులు సంఘం సభ్యులు 182 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. కానీ ప్రస్తుత జాబితాలో 204 మంది పేర్లు నమోదైనట్లు వెల్లడించారు. సదరు జాబితాలో గ్రామ పంచాయతీకి సంబంధం లేని వారి పేర్లు నమోదైనట్లు పేర్కొన్నారు. సంఘంతో సంబంధం లేని వారికి గొర్ల యూనిట్‌లో స్థానం ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నట్లు వారు స్పష్టం చేశారు.

డబ్బులు చెల్లించాలి

మల్హర్: పోడు పట్టాల కోసం వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సాంబాయ్య, దుర్గయ్య, నరేష్, కుమార్, రాజు, సంపత్ తదితరులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు పోడు పట్టాలకు దరఖాస్తులు చేసుకున్న ఒక్కొక్కరి వద్ద నుంచి పట్టాలు ఇప్పిస్తామని రూ.2వేల నుంచి రూ.2500 వరకు అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం సదరు వ్యక్తులను డబ్బులు చెల్లించాలని అడిగితే ముఖం చాటేస్తున్నారని వాపోయారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిట్యాల: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలం బోగంపాడుకు చెందిన కారు డ్రైవర్ విష్ణు చిట్యాల నుంచి జడల్‌పేటకు వెళ్తున్నాడు. అలాగే జడల్‌పేట నుంచి ద్విచక్ర వాహనంపై కమలాపూర్ మండలం గూడురు గ్రామానికి చెందిన భార్యభర్తలు రాంరెడ్డి, లావణ్య బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని చిట్యాల వైపునకు వస్తున్నారు. ఈ క్రమంలో ఎదురెదురుగా కారు, ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలైన దంపతులను స్థానిక సివిల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

సన్మానం

ఏటూరునాగారం: రెడ్ క్రాస్ డే సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ టైం మెంబర్ ఎండీ అజ్మత్‌ఖాన్‌ను, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అవసరం ఉన్న వారికి రక్తదానం, అలాగే దాతల సహాయంతో నిరుపేదలకు ఆర్థికంగా సాయం చేస్తున్న సేవలను గుర్తించి బ్లడ్ డోనర్స్ నిర్వాహకుడు సయ్యద్ వహీద్‌ను ఐటీడీఏ పీఓ అంకిత్ శాలువాతో సన్మాంచి, బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ ద్వారా ఎంతో మందికి రక్తం అందుతుందని అన్నారు. అలాగే యువత సామజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య, ఖయ్యుమ్ ఖాన్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల శివారులో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేదల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గుడిసె వాసుల సంఘం అధ్యక్షుడు నాంపెల్లి నాగరాజు అన్నారు. సోమవారం గుడిసెల వాసులతో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడారు. ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని బతుకు వెళ్లదిస్తుంటే అన్నల పేరు చెపుతూ గుడిసెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు వసూల్ చేశారని ఆరోపించారు. ఇంచర్ల శివారులో గుడిసెల వేసుకొని జీవిస్తున్న అర్హులైన కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



రేగొండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(రేగొండ): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు పండించిన పంటకు మద్దతు ధర రావాలనే కాంక్షతో సీఎం కేసీఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను కల్పిస్తున్న రైతుబాంధవుడు అని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ మటిక సంతోష్, ఎంపీటీసీ మైస సుమలత భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మండల మాజీ అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రవిసామ్రాట్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, దుబ్బపేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విజయ నాగేశ్వర్‌రావు, రాజునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు మొండి, సమ్మక్క, రాజమ్మ, రైతులు పాల్గొన్నారు.



మల్హర్‌లో..

కబ్జాకు గురవుతున్న కోనేరు భూమి



కోనేరు భూమి స్థలంలో వేసిన పెన్సింగ్

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామంలో ప్రభుత్వ కోనేరు భూమి కబ్జాకు గురవుతున్నా కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ తోట్ల లక్ష్మీఐలయ్య, పాలకవర్గం సభ్యులు ఆరోపించారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. సర్వే నంబర్ 257లో కబ్జాకు గురైందని కలెక్టర్‌కు గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది చేరుకుని భూ అక్రమ దారులను హెచ్చరించి పనులను ఆపివేశారన్నారు. కాగా, అధికారుల మాటలను బేఖాతరు చేసి అదే భూమిలో భూ అక్రమదారులు కంచె వేసి బావులను తవ్వుతున్నారని సోమవారం కలక్టరేట్‌లోని గ్రీవెన్ సెల్‌లో తిరిగి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కలెక్టర్ స్పందించి అక్రమణకు గురవుతున్న భూమిని ఆపివేయాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఒకవేళ ఆక్రమణకు గురవుతున్న భూమిని పట్టించుకోకపోతే గ్రామస్తులంతా కలిసి గుడిసెలు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టికోళ్ల రమేష్, ఉప సర్పంచ్ నాగుల రజిత, గ్రామ పాలకవర్గం తోట్ల రమేష్, గాజనవేన గట్టయ్య, ఎండీ రాజ్‌మహ్మద్, సంధాని, సావటి భాగ్య, శ్రీపతి మమత తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను జాగ్రత్తగా కాపాడాలి



మొక్కలను పరిశీలిస్తున్న రఘువరన్

మహదేవపూర్: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్ అన్నారు. మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొక్కలను బ్రతికించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలదేన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలని సూచించారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు జారీ చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఉపాధిహామీ ఏపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులపై ప్రేమ చూపించాలి

టేకుమట్ల: ప్రతి ఒక్కరూ వృద్ధులపై ప్రేమను చూపించాలని మహిళా శక్తి కేంద్రం అధికారి కల్యాణి అన్నారు. సోమవారం రేగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సురేందర్ ఆధ్వర్యంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ, జెడ్పీటీసీ సాయిని విజయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వయో వృద్ధుల సంక్షేమం-చట్టాల అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు వృద్ధులతో మమేకమై వారి పోషణ, జీవన శైలిపై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించి, వృద్ధుల సంక్షేమ కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలో వృద్ధులెవరూ నిరాధారణకు గురికాకుండా కృషి చేయాలన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 14567కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శామ్యూల్, తహసీల్దార్ షరీఫ్‌మొమినోద్దీన్, సీడీపీఓ అవంతిక, ఎంపీఓ గడ్డం రాంప్రసాద్‌రావు, సర్పంచ్ ఏడునూతుల నిశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నిఖిల్‌కుమార్

మంగపేట: వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వాగొడ్డుగూడెం పంచాయతీ పరిధిలోని కన్నాయిగూడెంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఉన్న 12 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి ముగ్గురు జ్వరపీడితులను గుర్తించి పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అకాల వర్షాల కారణంగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, జిల్లా ప్రోగ్రాం అధికారి సలిత, ఏఎన్ఎం అరుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో..

మంగపేట పీహెచ్‌సీ పరిధిలోని తిమ్మంపేటలో పల్లె దావఖాన వైద్యాధికారి గీత ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో విషజ్వరాలు ప్రబలడంతో అరికట్టేందుకు గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 35 మందికి పరీక్షలు నిర్వహించి ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న వైస్‌ఎంపీపీ బొల్లె భాస్కర్

కన్నాయిగూడెం: మండలంలోని నూతన ఎంఈఓ భవనంలో ఎంపీపీ జనగం సమ్మక్క అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండలంలోని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరకాలేదు. దీంతో సమావేశాన్ని తూతూమంత్రంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మాట్లాడుతూ.. కొంత మంది అధికారులు హాజరుకాకపోడంపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో చాలా సమస్యలు ఉన్నాయని అధికారులు చొరవ చూపి పరిష్కరించాలని కోరారు. కాగా, మండల సభకు మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు హాజరుకావడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వారు సమావేశాలకు రాకూడదని ప్రభుత్వం నుంచి నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఎంపీడీఓ ఫణీచంద్ర, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్‌లు ఆలెం ప్రభాకర్, ఉమామహేశ్వరి, డాక్టర్ అభినవ్, ఆర్ఐ గణేష్, డీటీ, మిషన్‌భగీరథ ఏఈ నర్సింహాచారి, పీర్ ఏఈ భిక్షపతి, వ్యవసాయ అధికారి, జైసింగ్, ఐకేపీ ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

హేమాచలుడికి ప్రత్యేక పూజలు

మంగపేట: మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామిని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య మంజుల, తల్లి గుణ సుందర్మతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రావణం సత్యనారాయణ ఆలయ అర్చకులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయంలో స్వయంభువు స్వామివారికి గోత్ర నామాలతో ప్రత్యేక అర్చనలు జరిపించారు. స్వామివారి విశిష్టత, ఆలయ పురణాన్ని వివరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లు బాగున్నాయని అధికారులు, పూజారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయ్యే విధంగా, కమలాపురంలో మూతపడిన బిల్టు ఫ్యాక్టరీ పునర్‌ప్రారంభించాలని, రాజుపేటను మండలం ఏర్పాటు చేసేలా చూడాలని లక్ష్మీనర్సింహస్వామికి మొక్కుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, శేఖర్‌శర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న నాయకులు

కాటారం: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిది అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, బీఆర్ఎస్ యూత్ సబ్‌డివిజన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం మండలంలోని దేవరాంపల్లి, దామెరకుంట, గుమ్మాళ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాధవికి రూ.12వేలు, మల్లయ్యకు రూ.18వేలు, కంకణాల సాయికుమార్‌కు రూ.18వేల విలువ చేసే చెక్కులు మంజూరు కాగా అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, ఎంపీటీసీలు బండం రాజమణి, బాసాని రవి, నాయకులు ఎల్లయ్య పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పలిమెల: మంథనిలో ఈనెల 16న నిర్వహించనున్న బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్, మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్‌లతో కలిసి విగ్రహావిష్కరణ సభ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీపీ మండల్ బతికి ఉన్నతకాలం బీసీ కులాల హక్కుల మహనీయుడని, ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీసీ కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సత్యనారాయణ, శ్రీనివాస్, పుష్పలత, రమేష్, నాగయ్య, సత్యం, బీఆర్ఎస్ మండల యూత్ నాయకులు లంగారి రవీందర్, కిష్టయ్య, సడవలి సంతోష్, రంజిత్, బొచ్చు తిరుపతి, మేకల రాజక్క, దస్తగిరి శ్రీనివాస్, సుమంత్, మోహన్, రమేష్, రాజబాపు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలి



భూపాలపల్లి రూరల్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: దేశంలో ఉన్న ప్రతీ ఇంటికి రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. దేశానికి దిశ నిర్దేశం చేసే రాజ్యంగంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన లేదర్నారు. ప్రజలందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు దొమ్మటి రవీందర్, తిరుపతి, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజబాబు పాల్గొన్నారు.



చిట్యాలలో..

చిట్యాల: భారత రాజ్యాంగ గ్రంథాన్ని పౌరులందరికీ ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) ప్రచార కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు శీలపాక నాగరాజ్ మాట్లాడుతూ.. దేశాన్ని నడిపిస్తున్నది రాజ్యాంగమన్నారు. ప్రతీ ఒక్కరు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అశోక్, నద్దునూరి రాజ్ కుమార్, రమేష్, మట్టేవాడ కుమార్, పర్లపల్లి కుమార్, మనోహర్, వినయ్, దిలీప్, భద్రయ్య, సందీప్, సతీష్, శివ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి, మేడిగడ్డ బ్యారేజి వద్ద ఎస్సై రాజ్‌కుమార్ సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు అవుతున్న కారణంగా ముందస్తుగా పోలీసులు అలర్ట్ అయ్యారు. దీంతో వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు.



తనిఖీ చేస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

బతుకమ్మ ఆడి జేపీఎస్‌ల నిరసన

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్) చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.

- సాక్షి నెట్‌వర్క్



కాటారం: బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



మొగుళ్లపల్లిలో..



చిట్యాలలో..



రేగొండలో..



మల్హర్‌లో..



భూపాలపల్లి రూరల్‌లో..



టేకుమట్లలో..

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న సీఐ రంజిత్‌రావు

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేసేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా కాటారం సర్కిల్ సీఐ రంజిత్‌రావు సోమవారం రూ.21వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జక్కు మొగిలి, కొట్టె ప్రభాకర్, చీమల రాజు, పసుల రాంచంద్రం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.